COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 27 మే, 2020.

## రాష్ట్రంలో మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలి

రాష్ట్రంలో మానవహక్కుల కమీషన్ వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కోరుతున్నది.

రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా మానవ హక్కుల కమిషన్ పనిచేయడం లేదు. పౌరహక్కుల సంఘాలు కోర్టుకు వెళ్లగా నాలుగు నెలల్లో ఏర్పాటు చేయమని అక్టోబర్ 30వ తేదీన ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఏడు నెలలు దాటినప్పటికీ ఇంతవరకు ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. గత ప్రభుత్వం మూడు సంవత్సరాలు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా, కోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలల్లో ఏర్పాటు చేస్తామని కోర్టుకు హామీ ఇచ్చినా ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదు.

ప్రత్యేకించి లాక్‌డౌన్ నేపథ్యంలో ప్రజలు అనేక విషయాలలో న్యాయవ్యవస్థ వైపు చూస్తున్నారు. చౌకగా, సులువుగా పేద ప్రజలందరికీ అందుబాటులో ఉండే మానవ హక్కుల కమిషన్ నేడు అత్యవసరం. వెంటనే మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 29న రాష్ట్ర వ్యాప్తంగా పౌర హక్కుల, న్యాయవాదుల సంఘాలు, ప్రజాసంఘాలు ఆందోళనకు పిలుపునిచ్చాయి. కనుక రాష్ట్రంలో మానవ హక్కుల కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

(పేనుమల్లి/ మధు)
రాష్ట్ర కార్యదర్శి